## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

**వనపర్తిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యాధికారులు సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరి శీలించి, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం వనపర్తి మున్సిపా లిటీలోని కందకం దగ్గర ఏర్పాటు చేస్తున్న కూరగాయల మార్కెట్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, కమీషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కూరగాయల మార్కెట్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## జవహర్ నవోదయ విద్యాలయం గుణాత్మక విద్యకు మారుపేరు:డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**జవహర్ నవోదయ విద్యాలయాల్లో గుణత్మాక విద్యకు కేరాఫ్‌గా మారాయని నాగర్‌కర్నూల్ జిల్లా డీఈఓ గోవిందరాజులు అన్నారు. గురువారం రాత్రి బిజినపల్లి మండలం వట్టెం గ్రామ పరిధిలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయ 29వ వార్షికోత్సవ వేడుకలకు డీఈఓ గోవిందరాజులు, డీఎంహెచ్ఓ సుధాకర్‌లాలు హజరయ్యారు. సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువు, వసతి, నాణ్యమైన భోజనం ఉచితంగా అందిస్తూ ఒత్తిడి లేని విద్య, ఆటపాటలతో వికాసానికి పెద్దపీట వేసే గుణాత్మకమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా వీటిల్లో అడ్మిషన్‌లభిస్తుందన్నారు. పాఠశాల చదువు విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమైందన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్ మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజానికి దోహద పడేలా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించి విద్యను అస్వాదీస్తూ చదవాలని సూచించారు. అంతకు ముందు జవహర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ పాఠశాల వార్షిక నివేధికను, పాఠశాల సాధించిన ప్రగతిని చదివి వినిపించారు. కార్యక్రమంలో నవదోయ పాఠశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ఓటరు జాబితా నుండి తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా జరగాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** ఈ సంవత్సరం సాధారణ ఎన్నికలు ఉన్నందున గత సంవత్సరం నుండి జాబితా నుండి తొలగించిన పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఒకే రకమైన ఫొటోలు, ఒకే ఓటరు ఒకే రకమైన ఫొటోలు, ఒకే ఓటరు ఒకటి కంటే ఎక్కువ కలిగినవి, మరణించిన ఓటర్లు, స్థానికంగా లేకుండా ఇతర ప్రాంతాల్లో స్థిర నివాసంలో ఏర్పరచుకున్న ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించినట్లయితే తొలగించిన పేర్లను పున: పరిశీలించాల్సిందిగా సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిందిగా సూచించారు.క్షేత్రస్థాయిలో వెళ్లి తీసుకున్న వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పేర్ల తొలగింపులో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని మరణించిన ఓటర్ల పేర్లు తొలగించడానికి మరణ ధృవీకరణ పత్రం, ఫారం 7 క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. తొలగించిన వాటి వివరాలను పార్టీల నాయకులకు అందజేయాలన్నారు. స్థానికంగా లేక పోవడం వంటి విషయంలో సంబంధిత చిరునామాకు నోటీసు ఒకటికి రెండుసార్లు పంపించి పూర్తి విచారణ అనంతరమే పేరు తొలగించాల్సి ఉంటుందన్నారు. ఫార్మ్ 6కొత్త ఓటర్ నమో దుకై, 6ఎ ఎన్ఆర్ఐ ఓటర్‌ల నమోదుకై, 7 డిలిట్ చేయుటకు 8 ఫార్మ్ అనేడి ఓటరు కార్డులో చేర్పులు, మార్పులకై అలాగే పుట్టినతేది నమోదుకై వినియోగించుకోవచ్చ న్నారు. ఈ ఆర్డీఓ రాంచందర్, తహసిల్దార్ దానయ్య, డిటి మధుసూదన్, సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితా పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్



ఓటరు జాబితా పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## మద్యం తాగి వాహనం నడపవద్దు..

**మద్యం తాగి పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న సాయుధ దళ డీఎస్పీ**

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** కుటుంబంపై ప్రేమ ఉంటే మద్యం తాగి వాహనాలు నడపవద్దని సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 16 మందికి గద్వాల జిల్లా ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు గద్వాల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే అత్యధిక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.రోడ్డు ప్రమాదాల్లో రోజుకు ఒకరు మృతి చెందుతున్నారని, కనీసం ముగ్గురు గాయాలపాలై వైకల్యం చెందుతున్నారన్నారు. డ్రైవింగ్ సమయంలో ఏకాగ్రత ఎంతో అవసరమని, మద్యం సేవించిన వారికి అది దెబ్బతిని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అదేవిధంగా పెద్దలు, పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. లేదంటే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమించి రోడ్లపై వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు. మద్యం తాగి వాహన నడపడం వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేశారు. ప్రతిరోజు పట్టణంతో పాటు బైపాస్ రోడ్డుపైన నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి నిబంధనలు పాటించేలా వారికి అవగాహన కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. ఆర్టీసి బస్సులు, ఆటోలకు ప్రత్యేకంగా స్టిక్కర్లను అతికించి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు,ప్రతి ఒక్క వాహనదారులు ఖచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోలో లౌడ్ స్పీకర్లను నిషేధించాలని, తప్పనిసరిగా ఇన్సూరెన్స్ సదుపాయం కలిగి ఉండాలని, వేగంగా ప్రయాణించడం వలన కలిగే నష్టాలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



కౌన్సిలింగ్ ఇస్తున్న డీఎస్పీ

## మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్..!

**సీఎం కెసిఆర్‌ను కలిసి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం**

**తక్షణమే మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సీఎం కెసిఆర్**

**అలంపూర్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలోని నూతనంగా ఎర్రవల్లి మండలంగా ఏర్పాటు చేసినందుకు సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సీఎం కెసిఆర్ దృష్టికి తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో రెండవ దశలో భాగంగా మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మించాలని, అలంపూర్ నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారు. సీఎం కెసిఆర్ మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అతి త్వరలోనే నివేదిక తయారు చేయాలని (సీఎం కార్యదర్శి) స్మిత సబర్వాల్ ఆదేశించారు. అనంతరం సీఎం కెసిఆర్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ పల్లి రవిందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు డావిఎం అబ్రహాం పాల్గొన్నారు.



సీఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే అబ్రహాం

# మే 6న వేడుకలా ఐటి టవర్ ప్రారంభం..!

- అమెరికా, ఇంగ్లాండ్ నుంచి ఐటీ కంపెనీలు..
- కేటీఆర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి..
- పేదలను ధనవంతులు చేయడమే లక్ష్యం..
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** మే6న ఐటీ కం ఎనర్జీ పార్క్‌ను మంత్రి కేటీఆర్ చేతలు మీదుగా పండుగలా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ జి రవినాయక్ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులో కలిసి మంత్రి దివిటిపల్లి వద్ద ఉన్న ఐటీ టవర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీ టవర్‌లో తమ కార్యాకలాపాలు ప్రారంభించేందుకు ఇంగ్లాండ్, అమెరికా నుంచి మల్టీనేషనల్ కంపెనీలు వస్తున్నాయన్నారు. ఐటీ టవర్ వద్ద కనీసం20వేల మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ చేసే కంపెనీపై కొందరు కావాలనే పనిగట్టుకిని విషప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. విద్యార్థులు, మన ప్రాతం బిడ్డలకు భవిష్యత్తున్నిచ్చే కంపెనీపై రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఇలాంటి విషయాల్లో రాజకీయం చేయడం మంచిదికాదని, యువత పొట్టనుకొట్టిన వాళ్లవుతారని చెప్పారు. మే6న కేటీఆర్ రానున్న నేపథ్యంలో లైటింగ్,అప్రోచ్ రోడ్డు,నిర్మాణం, ప్లాంటేషన్ ఇతర మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.



ఐటీ టవర్ వద్ద పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



గిఫ్ట్ ప్యాక్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### దేశంలో ఎక్కడా లేని విధంగా మైనార్టీల సంక్షేమం..

రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనార్టీల సంక్షేమం పథకాలు దేశంలో ఎక్కడా లేవని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. దేశంలోనే ఇమామ్,మౌజామ్‌లకు గౌరవ వేతనాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. మహబూబ్‌నగర్ తూర్పు కమాన్ వద్ద జామీయా మసీద్‌లో రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజాంల కు దుస్తులు, నిత్యావసర సరుకులు, రంజాన్ గిఫ్టులు అందజే శారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, జామీయా మసీద్ అధ్యక్షుడు అహ్మద్‌సన,ప్రధాన కార్యదర్శి జకీ తదితరులు పాల్గొన్నారు.

### ఎదిరలో ఇంటింటికీ ఉద్యోగం కల్పిస్తాం..

**- ఏరిపారేసినట్లు ఉండే ఎదిర నేడు ఎంతో ఎదిగింది..**

**- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**- ఎదిరలో ఈద్గా ప్రారంభం**

మహబూబ్‌నగర్ ప్రాంతంలోని ఎదిర గతంలో ఏరిపారేసనట్లు ఉండేదని, ఇప్పుడు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది ఇతరులకు అసూయ కలిగే విధంగా ఉన్నదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఎదిరలో రూ.5లక్షలతో నిర్మించిన ఈద్గాను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎదిరలో నివసిస్తున్న 42 కురుమ యాదవుల కుటుంబాలకు ఉచితంగా ప్రభుత్వం ప్లాట్లు అందజేసిందన్నారు. రూ.3 కోట్లతో పాఠశాల నిర్మాణం గిరిజన వసతి గృహం, ఇటు పక్క ఐటీ పార్క్, మరో పక్క కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ బైపాస్ రహదారి ఏర్పాటు చేశామన్నారు. మే6న అమెరికా, ఆస్ట్రేలియా ఇతరదేశాలకు చెందిన కంపెనీలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఐటీ పార్క్ వలన్ల ఎదిర ప్లాట్లు, భూముల ధరలు పెరిగాయన్నారు. ఐటీ పార్క్‌లో భూముల సేకరణ సందర్భంగా ప్రభుత్వ అసైన్డ్ భూములను సేకరించినప్పటికీ ఎకరాకు రూ.12లక్షలు ఇప్పించామని గుర్తుచేశారు. ఎనిమదేండ్లలో ఎదిర ఎంత అభివృద్ధి చెందిందో ఆలోచించాలన్నారు. అన్ని కులాల వారికి సమ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎదిరలో ఇంటింటికీ ఉద్యోగం ఇస్తామని,చదువును బట్ట రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు జీతాలు పొందేలా అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, కౌన్సిలర్ ఉమర్, నసీరుద్దీన్, షబ్బీర్,మాజీ సర్పంచ్ జంగయ్య పాల్గొన్నారు.



ముస్లిం మతపెద్దలు, ఎదిర గ్రామస్తులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# నేడు రంజాన్ పండుగ వేడుకలు..!

- ఈద్-ఉల్-ఫితర్ పండుగకు ఈద్గాల(ప్రార్ధన స్థలాలు) ముస్తాబు
- ముగిసిన పవిత్ర రంజాన్‌మాసం
- కఠోర నియమాలతో ఉపవాస దీక్షలున్న ముస్లింసోదరులు
- కొనసాగిన ఇఫ్తార్‌విందులు
- ముస్లింసోదరులతో కిటకిటలాడిన మజీద్‌లు

**దేవరకద్ర,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** జిల్లాలోని ముస్లింసోదరులు పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను శనివారం జరుపుకోనున్నారు.దీంతో రంజాన్ మాసం ముగిసి ంది.మానవీయ విలువల పరిమళమే ఈ పండుగ.గత నెల 23న రంజాన్ మాసం ప్రారంభమైంది. అప ్పటి నుండి కఠోర నియమాలతో కూడిన ముస్లింసోదరుల ఉపవాసదీక్షలు నెల రోజుల పాటు కొనసాగాయి. రంజాన్ మాసపు నెలవంక చంద్రుడు ఆకాశంలో కనిపించడంతో రంజాన్‌మాసపు ఉపవాసదీక్షలకు ముస్లింసోదరులు శ్రీకారం చుట్టారు. దీనికి గాను ముస్లింసోదరులు అన్ని ఏర్పాట్లు చేసుకొన్నారు.ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించినప్పటినుండి ప్రారంభమయ్యే దీక్షలు మళ్ళీ ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించే వరకు కొనసాగాయి.ఈ సందర్భంగా ముస్లింసోదరులు ఉపవాసదీక్షల చేపడుతున్న నేపథ్యంలో ప్రార్థనస్థలాలైన మజీద్‌లకు వెల్ల వేసి,రంగులువేసి సిద్ధం చేసుకొని దీక్షలను ప్రారంభించారు. రంగురంగుల విద్యుత్‌బల్బులతో మజీద్‌లను శోభాయమానంగా అలంకరించారు.మజీద్ ఆవరణలను శుభ్రం చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింసోదరులతో మజీద్‌లు కిటకిటలాడాయి.

### ముమ్మరంగా ఇఫ్తార్‌విందులు..

పవిత్ర రంజాన్‌మాసంలో ప్రతిరోజు ఒకరు చొప్పున ఉపవాసదీక్షలున్న ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందులు ఇచ్చారు. కులమతాలకు అతీతంగా ఈ విందులు కొనసాడాయి. దీంతో ఈ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. కొంతమంది తమ ఇళ్ళ వద్ద ఇఫ్తార్‌విందులు ఇవ్వగా,మరి కొంత మంది మజీద్‌లలో ఇచ్చారు. అయితే ప్రతి రోజు ఈ విందులు ఎవరు ఇవ్వాలన్న విషయంలో ఆయా గ్రామాలలో వి ందుల ఇచ్చే పేర్లతో తేదీలను ఖరారు చేసి అట్టి తేదీలకు అనుగుణంగా ఇఫ్తార్ విందులు ఇచ్చారు.అలాగే ప్రతిరోజు రాత్రి మజీద్‌లలో తరావి నమాజ్‌లను చదివి తయ యోగక్షేమాల కోసం ఈ దేవుడ్ని(అల్లాహ్)ను వేడుకొన్నారు. రంజాన్ మాసం చివరాంకంలో(నెలలోని చివరి పదిరోజులలో) 3రోజుల పాటు షబేఖధర్ జాగరణ రాత్రులను నిర్వహించారు.ముస్లిం సోదరుల పవిత్ర గ్రంధం దివ్య ఖురాన్ ఆ రోజు అవతరించినందున ఈజాగరణ రాత్రి నిర్వహించారు.అయితే ఒక్కోప్రాంతంలో ఒక్కోరోజు ఈ షబేఖధర్ జాగరణ రాత్రి నిర్వహించారు.ఆరోజు రాత్రంతా ముస్లింసోదరులు జాగరణ చేసి తమ యోగక్షేమాలకోసం ప్రత్యేక ప్రార్థనలను చేశారు.



దేవరకద్రలో రంజాన్ పండుగ నమాజ్‌కు ముస్తాబైన ఈద్గా

### పండుగకు ఈద్గాల(ప్రార్థన స్థలాలు) ముస్తాబు

రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రార్థన స్థలాలైన ఈద్గాలను ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా పండుగ రోజు ముస్లింసోదరులు నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్దకు ఊరేగింపుగా నిర్దేశించిన సమయానికి వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. రెండు రకాతుల ప్రత్యేక నమాజు చేసిన తరువాత ఖుద్బాను విని తరిస్తారు. అనంతరం కులమతాలకు అతీతంగా ఆలింగన చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొంటారు.ఇళ్ళ వద్దకు వచ్చి తీపి వంటకాలను ఆరగిస్తారు. దీనికి గాను ఈద్గాలకు వెల్ల వేసి ముస్తాబు చేశారు.

## సీసీ కెమెరాల వినియోగం గొప్పది..

**-సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.10లక్షలు**

**-ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**సీసీ కెమెరాల వినియోగం గొప్పదని, ఏ సంఘటన జరిగిన సీసీ కెమెరాల ద్వారా తెలుస్తుందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ కె.మనోహర్‌తో కలిసి ప్రభుత్వ విప్,అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రారంభించారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్థులకు, మహిళలకు సీసీ కెమెరాలు, దొంగతనాలపై పోలీస్‌స్టేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి షాప్, ఇల్లు, కాలనీలు, స్కూల్, కళాశాలల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మీకు మీరే భద్రత అని పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమాన మని పేర్కొన్నారు. అచ్చంపేటలో ఇటీవల జరిగిన దొంగతనాలు దృష్టిలో ఉంచుకొని కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు అందరు కూడా కలిసి కట్టుగా ఉండాలన్నారు. పట్టణం లో సీసీ కెమెరాల ఏర్పాటుకు తన వంతుగా రూ.10లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. పట్టణంలో మొత్తం 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కె.మనో హర్, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, కౌన్సిలర్లు, డీఎస్పీ కృష్ణ కిశోర్, సీఐ అనుదీప్, ఎస్ఐలు గోవర్ధన్, శివానందం గౌడ్, గురుస్వామి, పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గువ్వల

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. శుక్రవారం వనపర్తి మండల పరిధిలోని తూర్పు తాండాలో వాటరింగ్ డే సందర్భంగా చెట్లకు నీళ్లు పోసి ప్రతి రోజు ఉదయం, సాయంత్రంనీరు పట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చెట్లను వేసవి కాలంలో రక్షించాలన్నారు. అలాగే పెద్దమందడి మండల పరిధిలోని జంగమాయిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించిన కలెక్టర్ ఉపాధి కూలీల వివరాలు తెలుసుకున్నారు. ఉపాధజ కూలీలకు త్రాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని అన్నారు. అనంతరం పెద్దమందడి మండల పరిధిలోని జంగమాయిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం -2ను ఆకస్మికంగా తనిఖీ చేసి విధులపట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్ శ్రీలక్ష్మి ని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

# డిటిని వెంటనే సస్పెండ్ చేయాలి

**సమాచారం అడిగితే దురుసుగా ప్రవర్తించిన ఉప తహసిల్దార్..!**

**వీడియో రికార్డు చేస్తే ఫోన్ లాక్కుని డిలీట్ చేసి**

**నీ అంతు చూస్తానని బెదిరించిన డిటిపై**

**ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం**

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గం తహసిల్దార్ కార్యాలయంలో రోజు రోజుకు అవినీతి పెరిగిపోతుంది. శుక్రవారం సమాచారం అడిగిన ఓ పత్రిక విలేఖరిపై డిటి దౌర్జన్యం ప్రదర్శించారు. గుర్లపల్లి గ్రామంలో ఓప్రజా ప్రతినిధి భర్త ఫ్యామిటీ మెంబర్ సర్టిఫికెట్‌ను ఫోర్జరీ చేసి అధికారులకు తెలియకుండా తహసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి భూమిని కొందరి రికార్డుల్లోకి ఎక్కించారు. ఈ విషయమై గత 15వ తేదీ వార్తా పత్రికలో ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ ఫోర్జరీ అనే వార్త ప్రచురితమైంది. దీనికి సంబంధించిన సమాచారం తహసిల్దార్‌ను పూర్తి సమాచారం అడగగా ఆయన డిటి దగ్గర తీసుకోమని చెప్పడం జరిగింది. అక్కడికి వెళ్లి సమాచారం కోరగా మీకు ఎందుకు ఇవ్వాలని రూల్ ఏమైనా ఉందా మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండని అన్నారు. తహసిల్దార్ గత 17వ తేదీన మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఈ విషయాన్ని డిటి దగ్గర సదరు రిపోర్టర్ అడగగా ఆయన ఊగిపోతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన మాట్లాడే వివరాలను ఫోన్‌లో రికార్డు చేశారు. విడియో రికార్డును చూసిన వెంటనే ఉప తహసిల్దార్ ఫోన్‌ను లాక్కుని డిలీట్ చేసి అసలు నువ్వు రిపోర్టర్‌వా నీ అంతు చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. సదరు రిపోర్టర్ స్థానిక రిపోర్టర్లతో విషయం చెప్పగా వెంటనే స్పందించి రిపోర్టర్లు అంతా కలిసి తహసిల్దార్ డిటిపై చర్యలు తీసుకోవాలని అందించారు. డిటిని సస్పెండ్ చేయాలని దురుసుగా ప్రవర్తించడం చట్ట విరుద్ధమని రిపోర్టర్ల హక్కులకు భంగం కలిగించం జరిగిందని రిపోర్టర్ ఎక్కడ ఎప్పుడైనా అధికారుల కార్యాలయాల్లో ఫొటోలు,విడాయోలు తీయడం వారి వృత్తి అని ఫొటోలు తీసి సమయంలో ఫోన్ లాక్కోవడం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే డిటిని సస్పెండ్ చేయాలని కోరారు. మెమోరాండం ఇచ్చిన వారిలో నవీన్‌కుమార్, అంజన్‌ప్రసాద్, సురెందర్, బాలరాజు, ఎల్లారెడ్డి, అంజయ్యాచారి, పృథ్వీరాజ్, రవికుమార్‌గౌడ్, అచ్చప్ప, అందాస్, శ్రీనివాస్, కార్తీక్,ప్రదీప్, వాకిటి రాజు తదితర రిపోర్టర్లు ఉన్నారు.



మెమోరాండం అందజేసిన విలేఖరులు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** జిల్లాలోని ముస్లిం సోదరులందరు ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ముస్లిం సోదరి,సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఈద్గాలు, మసీద్‌ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్, పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరు సోదరభావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయినా ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ మొదలగు వాటిలో ఒకరిని కించపరిచేలా పోస్టులు చేయరాదని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదని తెలిపారు.సోషల్ మీడియాపై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సమాజంలో శాంతిస్థాపనకొరకు ప్రతిఒక్కరు కృషి చేయాలని శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి మంత్రి రాక...

**పెద్దమందడి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెద్దమందడి ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి నేడు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లు హాజరవుతారని సింగిల్ విండో అధ్యక్షుడు పి.విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మొదటగా మనిగిల్ల గ్రామంలో 11.30 గంటలకు, పెద్దమందడి లో 12:00 గంటలకు, అల్వాల లో 12.30 గంటలకు, పామిరెడ్డిపల్లి లో 1.00గంటలకు, బలిజపల్లి లో 1:30గంటలకు, జంగమాయిపల్లి లో 2:00లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు బంధు అధ్యక్షుడు, జిల్లా సహకార అధికారి, మండల రైతు బంధు అధ్యక్షుడు, ఎంపీపీ, జడ్పీటీసీ, తహసిల్దార్, వైస్ ఎంపీపీ, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ లు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు అన్ని పాల్గొంటారని ఆయన తెలిపారు.



## నిరుద్యోగ మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఈనెల 25 నిర్వహించే నిరుద్యోగ మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి జిల్లా యువతకు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మిలియన్ మార్చ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ విషయంలో బీజేపీ నిరుద్యోగుల పక్షాన నిలబడుతుందన్నారు. అందులో భాగంగానే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో నిరుద్యోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలన్నారు. ఈ వ్యవహారినికి పూర్తి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ డీకే పవన్‌కుమార్, పార్లమెంట్ ప్రభారి చంద్రశేఖర్, యువ మోర్చా కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణవర్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, రమేశ్,నాయకులు దరువు ఎల్లన్న, సతీష్‌కుమార్, నారాయణయాదవ్, సుబ్రహ్మణ్యం,అరవింద్‌రెడ్డి,తిరుపతిరెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి,నర్సింహులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ

**వనపర్తి ప్రతినిధి(మదనాపురం),ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మదనాపురం మండలం కొత్తపల్లి, కర్నె గ్రామాల్లో ఐకెపీ ద్వారా జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాష, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ వెంకట్ నారాయణ, దుప్పల్లి సర్పంచ్ శివశంకర్ నాయుడు, కొత్తపల్లి సర్పంచ్ అరుణ రమేష్, మండల సీనియర్ నాయకులు జక్కుల నాగన్న యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపల్లి మనోజ్ కుమార్, దళిత బంధు అధ్యక్షుడు శ్రీనివాసులు, కర్నె, కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు రైతులు, పాల్గొన్నారు.



## ఐటీసీ సంస్థ వారిచే తడి, పొడి చెత్తలపై అవగాహన..

**కల్వకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**పట్టణంలో తడి, పొడి చెత్తలను వేరు చేయాలని, దాని వలన కలిగే ఉపయోగాల గురించి ఐటీసీ సంస్థ వారిచే మెప్మా ఆర్పీలకు, మహిళా సంఘాలకు, పారిశుధ్య జవాన్లకు, డ్రైవర్లకు, సిబ్బందికి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రితకుమార్ అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐటీసీ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు తడి, పొడి చెత్తలను వేరు చేయుటకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలన్నారు. తడి చెత్తతో ఎరువు తయారు చేయడం, పొడి చెత్తతో రీ యూజ్ చేయుటకు, మరియు హానికరమైన చెత్తను ఒక ప్రత్యేకమైన ప్యాకింగ్ చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్, శానిటరి ఇన్‌స్పెక్టర్, ఎన్విర్వాన్మెంటల్ ఇంజనీయర్, జవాన్లు, డ్రైవర్లు, మహిళా సంఘాల వారు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి..

**గద్వాల రూరల్ ఎస్సై బి. ఆనంద్**

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని గద్వాల రూరల్ ఎస్సై ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఆయన పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల సందర్భంగా ప్రతి విద్యార్థిపై చదువులకు సంబంధించిన పుస్తకాలను తీసుకుని శ్రద్ధగా చదువుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వార్షిక పరీక్షలు ముగిసినందున పిల్లలు, విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రామ శివారులో ఉన్న చెరువులు, కుంటలు, బావులకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈతకోసం వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. యువకులు ఈతకోసం చెరువుల వద్దకు వెళ్లవద్దని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి తప్పకుండా ఈత నేర్చుకోవాలని అయితే ఈత నేర్చుకునేందుకు పట్టణ కేంద్రంలో స్విమ్మింగ్ ఫైల్ అందుబాటులో ఉంటాయని శిక్షకులైన వారి సమక్షంలో ఈత నేర్చుకోవాలని సూచించారు. క్రీడల్లో మంచి శిక్షణ తీసుకుని జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటే క్రీడా కోటాకింద ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందని ఎస్సై తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా వేసవి సెలవులు ఉన్నాయనే నిర్లక్ష్యంతో వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాని ఎస్సై ఆనంద్ సూచించారు.



## అపద్బాంధవుడు డీఎన్ఆర్...

**ఊర్కొండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**మండల ప్రజలకు అపద్బాంధవుడిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిలరెడ్డి నిలుస్తున్నారని ఊర్కొండపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఊర్కొండపేట గ్రామానికి చెందిన మారుపాకుల జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ధ్యాప నికిల్‌రెడ్డి మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని డీఎన్ఆర్ సేవా సమితి ద్వారా సమకూర్చారు. శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని డీఎన్ఆర్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న వెంటనే నేనున్నానంటూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షైబాజ్, మనోహర్‌రెడ్డి, వెంకటమ్మ శ్రీనివాసులు, రవి, చంద్రయ్య, డీఎన్ఆర్ సభ్యులు అమీర్, ఆమెర్, మధు, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.



# యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పకడ్బందిగా నిర్వహించాలి

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ సభావట్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పకడ్బందిగా అమలు చేసి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 48 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ సభావట్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన శిక్షణ సదస్సు నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఎండకాలం 2022-23 రైతులు పండించిన యాసంగిలో వరి ధాన్యం సెంటర్ ధాన్యం కొనుగోళ్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1లక్ష 55వేల ఎకరాల్లో రైతులు పండించిన 4 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో దిగుబడి కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచాన వేసిందని తెలిపారు. యాసంగిలో 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని జిల్లా పౌరసరఫరాల నుంచి కొనుగోలు చేసేందుకు జిల్లాలో ఆ రకమైన ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తేమ శాతం చూసి టోకెన్ ఇవ్వాలని, ఏఈఓలు టోకెన్ ఇచ్చిన రైతుల ధాన్యాన్ని మాత్రమే సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో 580 బస్తాల వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీ ట్రాన్స్‌ఫోర్ట్‌కి కాల్ చేస్తే లారీని పంపుతామన్నారు. కేంద్రాల ద్వారా ఏ గ్రేడ్ రకానికి రూ.2060, ఇతర రకాలకు రూ.2040 మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో 218 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఐకేపీ ద్వారా 13, పీఏసీఎస్ ద్వారా 202 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు 80 లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా ఇప్పటి వరకు 50లక్షల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, మరో 30లక్షల గన్నీ బ్యాగులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. డివిజన్ల వారిగా ట్రాన్స్‌పోర్ట్ ఏజేన్సీల నెంబర్లు నాగర్‌కర్నూల్ నీరజ 9440925798, 9440205754, కొల్లాపూర్ స్వామి 9440752030, అచ్చంపేట అంజి 9603412500, కల్వకుర్తి కృష్ణయ్య 9542169069 నెంబర్లకు ఆయా కొనుగోలు కేంద్రాల వారు ఫోన్లు చేసి లారీలను తెప్పించుకోవాలన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బాలరాజ్, డీఆర్డీఓ నర్సింగ్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ అధికారిణి బాలమణి, ఐకేపీ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, కార్యదర్శి నవీన్, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు బిల్లకంటి రవికుమార్, హకీం రాజేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పీఏసీఎస్, ఐకేపీ సెంటర్ ఇన్‌చార్జిలు, ఏఈఓలు, ఏఓలు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ సభావట్

## రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచాలి..

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు రైతులకు మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రూ.1లక్ష వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి, నేటి వరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చాక రైతులను మభ్యపెట్టి నాలుగు విడతలుగా రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి రూ.25000, 50000, 75000 వరకు చేస్తామని, నేటి వరకు కొందరు రైతులకు రూ.25వేల వరకు కొందరు రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. మిగతా రైతులు రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పింది కదా ఇప్పుడు మాత్రం రూ.90వేల వరకు రుణమాఫీ చేస్తామని మార్చి బడ్జెట్లో చెప్పడం వరకే జరిగిందని అన్నారు. అది కూడా నేటి వరకు అమలు కాలేదని, ప్రభుత్వం బ్యాంకుల్లో రుణాన్ని మాఫీ చేస్తాదని, రైతులు అప్పులను రెన్యువల్ చేయించుకోకపోవడంతో బ్యాంకులో అధిక వడ్డీలు పెరిగిపోయి సివిల్ స్కోర్ తగ్గి రైతులు డిఫాల్టర్ అయ్యారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక నానా అవస్థలు పడుతున్న తరుణంలో రైతులు దిక్కుతోచని స్థితిలో పంటల పెట్టుబడులకు ప్రైవేటు వ్యాపారుల దగ్గర అధికవడ్డీలకు తీసుకువచ్చి అప్పుల పాలవతున్నారని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఆలోచించి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రూ.లక్ష అస్సలు వడ్డీతో సహా ప్రభుత్వమే చెల్లించాలని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



పరమేశ్వర చారి

## సమాచార హక్కు చట్టం జిల్లా కన్వీనర్‌గా నరేందర్‌బాబు నియామకం..

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం సమాచారహక్కు చట్టం కార్యవర్గం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ గా ముందంగుల నరేందర్ బాబు ను నియమించడం జరిగింది. జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ఆదేశానుసారం కన్నెబోయిన ఉషారాణి రాష్ట్ర కన్వీనర్ నియామక పత్రం జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం జిల్లా కన్వీనర్ నరేందర్ బాబు మాట్లాడుతూ సంస్థ నియమనిబంధనల ప్రకారం పనిచేస్తు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి అరికట్టి సామాన్య ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పారదర్శకంగా సామాన్యులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత తనకు అప్పగించినందుకు అవినీతి రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే విధంగా నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు. సంస్థ అభివృద్ధికి తోడ్పడుతూ అన్ని వేళలా అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా నియమించిన జాతీయ చైర్మెన్ బొమ్మర బోయిన కేశవులు, గాదం ఉత్తరయ్య ముదిరాజ్, జాతీయ కో ఆర్డినేటర్ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



సమాచార హక్కు చట్టం కన్వీనర్ గా నియామకపత్రం అందుకుంటున్న నరేందర్ బాబు

## అమరుల ఆశయ సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలి..

**అమరచింత,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి అమరులయిన వారి ఆశయ సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైన ఉందని సీపీఐ(ఎమ్ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని కార్మిక సంఘం నాయకుడు కామ్రేడ్ చింతలయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం దగ్గర నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం కామ్రేడ్ చింతలయ్య అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే జీఓ లను అమలు చేసి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుంది అన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేసి ఆధాని, అంబానీ లకు అప్పజెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరుఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమంతు, సి.రాజు,కె.రాజన్న, సామేలు, ప్రసాద్, జిలాని, కిరణ్, ముస్తామని, కె.ప్రేమరత్నం, ప్రసన్న, బి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.



కామ్రేడ్ చింతలయ్య స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

## మాదిగలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి..

**అమరచింత,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మాదిగలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని రిటైర్ట్ ఉద్యోగస్థులు గంధం గట్టయ్య, మాజీ జడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి, గొర్ల బాలరాం, ఆర్.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం ప్రతి మాదిగ కుటుంబానికి ఇవ్వాలని, అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళిత వాడల అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రతి దళిత కుటుంబానికి 3ఎకరాల భూమి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులకు ఈనెల 23న వనపర్తి జిల్లా నాగవరం దాచ లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశామని, ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మాదిగలు హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ బీ.ఎస్.రాజ్ కుమార్, కె.విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలు విడుదల చేస్తున్న మాదిగ రిటైర్డ్ ఉద్యోగులు

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

**దేవరకద్ర, ఎప్రిల్ 21 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరి శంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



దేవరకద్రలో అలంకరణలో వాసవిమాత అమ్మవారు

## ఘనంగా జుమ్మతుల్ విదా..

**- రంజాన్ మాసపు చివరి శుక్రవారానికి వీడ్కోలు పలికిన ముస్లింసోదరులు**

**- అల్ విదా..మాహె రంజాన్..**

**- ముస్లింసోదరులతో కిటకిటలాడిన మజీద్‌లు**

**దేవరకద్ర,ఎప్రిల్ 21 ప్రభాతవార్త:** జిల్లాలోని ముస్లింసోదరులు శుక్రవారం పవిత్ర రంజాన్ మాసంలో వచ్చే చివరి శుక్రవారానికి ( అల్ విదా..మాహె రంజాన్..)వీడ్కోలు పలికారు.ప్రతి శుక్రవారానికి ముస్లిం సోదరులు ప్రాధాన్యత ఇస్తారు. అయితే రంజాన్ మాసంలో వచ్చే శుక్రవారానికి పరమ పవిత్రంగా భావిచి అధిక ప్రాధాన్యత ఇస్తారు.నెల రోజుల్లో వచ్చే శుక్రవారాలలో ముస్లిం సోదరులు మజీద్‌లకు వెళ్ళి ప్రార్థనలు చేయడానికి ఎక్కువగా ఆసక్తి కనబరుస్తారు. అందులో భాగంగానే రంజాన్ నెలలో వచ్చిన ప్రతి శుక్రవారాలలో ముస్లింసోదరులు మజీద్‌లకు వెళ్ళి ప్రార్థనలు చేసి తమ యోగక్షేమాల కోసం ఆ దేవుడ్ని వేడుకొన్నారు.అయితే రంజాన్ మాసంలో వచ్చిన చివరి శుక్రవారం రోజు ముస్లిం సోదరులు మజీద్‌లకు వెళ్ళి ప్రార్థనలు చేసి చివరి శుక్రవారానికి వీడ్కోలు పలికారు.దీంతో జిల్లాలోని మజీద్‌లు ముస్లింసోదరులతో కిటకిటలాడాయి.



దేవరకద్ర మజీద్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింసోదరులు

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,ఎప్రిల్ 21 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 3569 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2157 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1400 ధర పలికింది. అలాగే 472 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1623 ధర పలికింది. అతి తక్కువగా రూ.1411 ధర పలికింది. అలాగే 17 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5559 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## వెంకటాయపల్లిలో రంజాన్ తోఫాల పంపిణీ

**దేవరకద్ర,ఎప్రిల్ 21 ప్రభాతవార్త:**దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో శుక్రవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వం రెడ్డి ఆదేశానుసారం సర్పంచ్ సక్కరి అంజనేయులు,యంపీటీసీ జంగం పార్వతమ్మల అధ్వర్యంలో ఈ తోఫాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రమ్మ,వార్డు సభ్యులు కావలిరఘు, గోవర్దన్,బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బాలసాయన్న,రైతు సంఘం అధ్యక్షుడు అంజనేయులు,గ్రామ పెద్దలు బండ్రపల్లి హనుమంతు,సక్కెరి పాపన్న, డ్రైవర్ రంగన్నలతో పాటు గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..

**అడ్డాకుల,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం చిన్న మునగల్చేడు గ్రామంలో తొండా హనుమంతు భార్య అలివేలమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాటం శ్రీనివాస్ గౌడ్, పుట్ట రాజు, రాము గౌడ్, తిరుపతయ్య, శ్రీశైలం, ఆనంద్, బుడ్డన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన జడ్పీటీసీ

**అడ్డాకుల,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దమునగల్‌చేడు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కింద మోడల సత్తన్న కు రూ.1లక్ష చెక్కును జడ్పీటీసీ రాజశేఖర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రయ్య సాగర్, శ్రీరాములు సాగర్, అజ్జు, చెన్నయ్య తదితరులు ఉన్నారు.



## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి:సర్పంచ్ బి.కృష్ణ



**కోయిల్‌కొండ,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కూలీలంతా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బి. కృష్ణ సూచించారు. మండల కేంద్రమైన కోయిల్‌కొండలో ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. పనులు చేసే ప్రదేశంలో కూలీలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలప్ప, గ్రామ పంచాయతీ కారోబార్ శ్రీనివాసులు, కూలీలు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**గండీడ్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి మాధవి రాజ్‌కుపూర్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ పెంట్యానాయక్, సర్పంచ్ చంద్రకళ, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, మహ్మదాబాద్ సురెందర్, అశోక్, అంజిలయ్య,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతులకు న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు

**● వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి**





న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న న్యాయమూర్తి అనిరోజ్ క్రిస్టియన్

**ధరూర్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని న్యాయమూర్తి అనిరోజ్ క్రిస్టియన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలందించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జ్ ఛైర్మన్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి అనిరోజు క్రిస్టియన్ వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు తను పండించిన పంటను మార్కెట్లో అమ్ముకునే వరకు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన న్యాయ సలహా సహాయం అందించడమే న్యాయ సలహా కేంద్ర ఉద్దేశమన్నారు. భూ సమస్యలు ఉత్పన్నమైనప్పుడు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లిన సమయంలో మార్కెట్లో మోసాలు జరిగితే పంట భీమా అమలు కానప్పుడు రైతులకు అవసరమైన సహాయాన్ని ఈ కేంద్రము ద్వారా అందిస్తామని ఆమె అన్నారు. రైతులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు గాను క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయ అధికార గోవిందనాయక్ మాట్లాడుతూ వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించినందుకు న్యాయశాఖకు వ్యవసాయశాఖ తరపున కృజ్ఞతలు తెలిపారు. రైతులందరు వ్యవసాయ, న్యాయ సలహాలను న్యాయశాఖ వారు రైతు వేదికలో రైతులకు అండగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ రైతు వేదికలో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా మంది రైతులకు వ్యవసాయ సంబంధిత సమస్యలు ఉన్నప్పటికి విత్తనం క్వాలిటీ బాగుంటే రైతుకు లాభాలు వస్తుంటాయి కాబట్టి మంచి విత్తనాలను తీసుకుని రైతులు అభివృద్ధి చెందాలన్నారు. ఆర్గనైజర్లతో మోసపోకుండా మంచి కంపెనీ విత్తనాలు తీసుకోవాలన్నారు. వ్యవసాయం బాగుంటేనే దేశం బాగుంటుదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంటా కవితాదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి. ప్రభాకర్, అసోసియేషన్ అధ్యక్షుడు జి.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందనాయక్, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, ఎస్సై శేఖర్‌రెడ్డి, ఎడిఎ సంగీతలక్ష్మి, మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత, మహిళా రైతులు, రైతన్నలు, డిఎల్ఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

# బట్లదిన్నె గ్రామ పంచాయతీని ఎర్రవల్లి కొత్తమండలంలో విలీనం చేయాలి



బట్లదిన్నె గ్రామ పంచాయతీని విలీనం చేయాలని ఆర్‌డిఓ రాములుకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామ పెద్దలు

**ఇటిక్యాల,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటిక్యాల మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉండగా కొన్ని గ్రామాల ప్రజలకు మండల కేంద్రం దూరం కావం, కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తున్నందుకు గత ఏడాదిలో పెద్ద ఎత్తున 14 గ్రామాల ప్రజలు ఉద్యమం చేపట్టారు. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రోజుల క్రితం ఎర్రవల్లి పంచాయతీని కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో భాగంగా కొత్తగా ఏర్పాటవుతున్న ఎర్రవల్లి మండలంలో తమ గ్రామాన్ని కలపాలని శుక్రవారం బట్లదిన్నె గ్రామ ప్రజలు గద్వాల ఆర్డీఓ రాములు, ఇటిక్యాల మండల డిప్యూటి తహసిల్దార్ నందినికి వినతి పత్రాలు వేర్వేరుగా సమర్పించారు. వినతి పత్రంలో వివరిస్తూ బట్లదిన్నె గ్రామం నుండి ఇటిక్యాల మండల కేంద్రానికి వెళ్లాలంటే తమకు సౌకర్యాలు లేవని దాదాపు మూడు వాహనాలు మారవలసి ఉందని,ఆటోలు గాని, బస్సులు గాని దొరకక సరైన వేళకు మండల ఆఫీసుకు వెళ్లలేకపోతున్నామని, గ్రామస్తులు వినతి పత్రంలో వివరించారు. జాతీయ రహదారిపై ఉన్న కొత్తగా ఏర్పాటయ్యే ఎర్రవల్లి మండల కేంద్రంలో మా గ్రామాన్ని కలిపితే మాకు సౌకర్యంగా ఉంటుందని ప్రతినిత్యం వ్యవసాయ పనుల మీద ఎర్రవల్లికి వెళుతుంటామని మండలం కూడా అదే అయితే మాకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని బట్లదిన్నె గ్రామ ప్రజలు అధికారులను కలిసి విన్నవించారు. వినతి పత్రంఇచ్చిన వారిలో గ్రామసర్పంచ్ సుంకన్న,మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి,భాస్కర్‌రెడ్డి,వెంకట్‌స్వామిగౌడ్,పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న గ్రామ పెద్దలు

## పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

**వెల్దండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన శేఖర్‌కు మంజూరైన రూ.95వేల ఎల్ఓసీ చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ది పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## వైద్య రంగ కార్మికులకు జీఓ 21ని తక్షణమే అమలు చేయాలి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్య రంగంలో పని చేస్తున్న పారిశుద్య సెక్యూరిటీ గార్డు తదితర విభాగాలకార్మికులకు, సిబ్బందికి జీఓ నెంబర్ 21ని తక్షణమే అమలు చేసి వేతనాలు పెంచాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి మెడికల్ కళాశాల పారిశుద్య సెక్యూరిటీ విభాగాల కార్మికుల ఉమ్మడి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జీఓ నెంబర్ 21కి రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ అయిన అమలు చేయకుండా ప్రభుత్వమే దొడ్డిదారిన యాజమాన్యాలతో దరఖాస్తులు పెట్టించి పెండింగ్‌లో ఉంచిందని మండిపడ్డారు. జీఓ నెంబర్ 21 ద్వారా పారిశుద్య కార్మికులకు రూ.20వేలకు పైగా సెక్యూరిటీ సూపర్‌వైజర్ కార్మికులకు రూ.26 వేలకు పైగా వేతనాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం పీఆర్‌సీ జీఓ నెంబర్ 61 అమలు చేస్తామని ఆసుపత్రి కార్మికులకు రూ.15600 రాష్ట్ర వ్యాప్తంగా ఒకే వేతనం అందిస్తామని ప్రగల్బాలు పలుకుతున్న దళారీ కాంట్రాక్టర్లు మాత్రం కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనాలు అమలు కాకుండా బారీ కోతలు విధిస్తూ కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ వైద్య రంగంలో పని చేస్తున్న కార్మికులకు అందించిన వేతనాల్లో పీఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమెడికల్ కళాశాల కార్మికులు ఎం.డి. షకీల్, రాజశేఖర్,సైదా బేగం,బొజ్జమ్మ, అంజనమ్మ,లక్ష్మీ, శివలీల, రమ్య, భారతి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు నాయకుడు

## రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఎంపిపి



**మల్దకల్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం రంజాన్ తోఫాలను ఎంపిపి వై. రాజారెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కులమతలకతీతంగా తేడాలు లేకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. తెలంగాణలో జరిగే ప్రతి పండగకు దుస్తులు పంపిణీ చేస్తున్నదని అన్నారు. ముస్లింల మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. రాష్ట్రం కెసిఆర్ మైనార్టీ సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ మైనార్టీల అభివృద్ధి కొరకు వారి పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రత్యేకంగా మైనార్టీ గురుకుల పాఠశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రంజాన్ పండగను సోదరభావంతో భక్తి శ్రద్ధలతో కుటుంబ సమేతంగా జరుపుకోవాలని అన్నారు.కార్యక్రమంలో జహీర్,గౌస్,నబి, రజాక్,గాజులకథల సాబ్ హుస్సేన్, చాంద్‌పాషా,సుభాన్, అనీఫ్, చికెన్ రఫీ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**కల్వకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని జీఎస్‌ఆర్ కార్యాలయంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నేత బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు 12 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కల్వకుర్తి నిరుపేద ముస్లిం మైనార్టీలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో రంజాన్ పండుగ సందర్భంగా పండుగకు కావాల్సిన బియ్యం, నూనె, పప్పు, పంచాదారతో పాటు వివిధ రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పేద, ధనిక తేడా లేకుండా పండుగను ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, కోఆప్షన్ సభ్యులు సాబేర్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఏజాస్, చిన్న రాంరెడ్డి,శ్రీధర్‌రెడ్డి, హణ్మనాయక్,విజయలక్ష్మి సతీష్,పద్మచిన్న, ప్రవీణ్ కుమార్,ఆనంద్ అన్నయువసేన సభ్యులు, మైనార్టీ సోదరులు ఉన్నారు.



మాజీ సర్పంచ్ బృంగి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఐకెపీ వీఓఏల 5వ రోజు ధర్నా



**వీపనగండ్ల,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ఐకెపీ వీఓఏ ఉద్యోగుల సంఘం సీఐటీయు అనుబంధం ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె ప్రారంభమైంది. అందులో భాగంగా వీపనగండ్ల మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర మండల ఐకెపీ వీఓఏ ఉద్యోగుల సమ్మె మండల అధ్యక్షుడు బాలీశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఐకెపీ వీఓఏ ల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరవధిక సమ్మె శిబిరానికి వనపర్తి జిల్లా సీఐటీయు సహాయ కార్యదర్శి సూర్య వంశం రాము ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐకెపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రూ.10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని, సెర్ప్ నుండి ఐడీ కార్డులు ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీఓఏ ఖాతాల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లోన్న 7నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.సమ్మె విజయవంతానికి వీఓఏ లు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లానాయకులు రామన్‌గౌడ్, కొమ్మురవి, సత్యం, నాగయ్య, ప్రసాద్, నాగలక్ష్మీ, పుష్పవతి, యశోదమ్మ, నాగమణి, శ్రీను పాల్గొన్నారు.

## జిల్లాలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**కల్వకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మే డే వారోత్సవాలు మే 1వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హజరై రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ మే డే వారోత్సవాల్లో అన్ని రంగాల కార్మికులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, బీజేపీ ప్రోత్సహిస్తున్న మత విద్వేశాలు, మూఢనమ్మకాలను కార్మికులకు వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ అవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు ఈశ్వర్, పొదిలి రామయ్య, కోశాధికారి అశోక్, ఉపాధ్యక్షులు మల్లేష్,ఫసియొద్దీన్, దశరథం,జిల్లా కమిటీ సభ్యులుశివరాములు, మాసమ్మ, పార్వతమ్మ, చెన్నమ్మ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి

## వినూత్న నిరసన తెలిపిన ఐకెపీ వీఓఏలు

**పెద్దమందడి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** 5వ రోజు ఐకెపీ వీఓఏ ల నిరవధిక సమ్మె పెద్దమందడి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఐకెపీ వీఓఏ లు చెవిలో పూలు పెట్టుకొని వారు నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, కోశాధికారి మోతీబాయ్, అన్ని గ్రామాల వీఓఏలు పాల్గొనడం జరిగింది.



చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతున్న ఐకెపీ వీఓఏలు

## నియోజకవర్గంలో బీజేపీకి ఆదరణ పెరుగుతోంది

**● బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి**

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మానాజిపేట గ్రామంలో శుక్రవారం బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్రాల బూతుల సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం అనుజ్ఞారెడ్డి మాట్లాడుతూ ఘణపురం మండలంలో మొత్తం 41 బూత్ కమిటీలు ఉన్నాయనిఅన్ని గ్రామాల్లో అన్నిబూత్ కమిటీలు వేశారు. శుక్రవారం మానాజిపేట గ్రామంలో బూత్ నెంబర్.36, 37, 38లలో బూత్ స్వశక్తి కిరణ్ అభియాన్ కమిటీ వేయడం జరిగిందని అన్నారు. బీజేపీ పార్టీకి జిల్లాలో ఆదరణ పెరుగుతోందని, రాబోయే ఎన్నికల్లో గెలుపే దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. మండల నాయకుల కోసం గ్రామస్థాయిలో కమిటీలు వేయాలని ఆయన సూచించారు. కేంద్ర పథకాలను ప్రజలకు వివరించి ఆయుష్మాన్ భారత్, అటల్ పెన్షన్ ఎరువులపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి,మండల ప్రతినిధి శ్రీశైలం,మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, పి.రమేష్,యువ మోర్చ నాయకులు దశరథ్, బూత్ అధ్యక్షుడు చిన్నయ్య, శాంత, తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో బూత్ కమిటీలు ఎన్నుకుంటున్న బీజేపీ నాయకులు

## రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**వంగూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో ఎంపీ పోతుగంటి రాములు రూ.5లక్షల నిధులచే చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరావు, సర్పంచ్ చెన్నయ్యలు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ద్వారా గ్రామాలాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయన్నారు. ఎంపీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, బీఆర్ఎస్ నాయకులు రేణుగౌడ్,సాయన్న, హుస్సేన్, రవీందర్,నరేందర్‌గౌడ్, వెంకటయ్య, కాశీనాథం,వెంకటయ్య,బాలయ్య,మల్లయ్య, గోపాల్, గ్రామస్తులు ఉన్నారు.



## సమ్మర్ స్పార్కిల్ శిబిరం

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఈస్ట్ రీజియన్‌లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 4 పాఠశాలల్లో విద్యార్థులకు ఏప్రిల్ 22నుంచి మే 6వరకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీఓ కె.వనజ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని లింగాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2సొసైటీలకు చెందిన టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, టీటీడబ్ల్యూఆర్ఎస్ బాలురు 200మంది, అచ్చంపేట సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 3సొసైటీలకు చెందిన టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, టీటీడబ్ల్యూఆర్ఎస్, టీఎంఆర్ఈఎస్ 90 మంది స్పోర్ట్స్ క్యాంపు, వనపర్తి జిల్లాలోని గోపాల్‌పేట లో 2 సొసైటీలకు చెందిన టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, టీటీడబ్ల్యూఆర్ఎస్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 200మంది బాలికలకు 15రోజుల పాటు వేసవి శిబిరం నిర్వహిస్తున్నారు.ఈవేసవి శిబిరంలోవిద్యార్థులకు మనోవికాసం, సృజనాత్మకత పెంపొందించేందుకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## గోవర్ధనగిరి చెరువులో మొసలి సంచారం

**వీపనగండ్ల,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవర్ధనగిరి తత్వ చెరువులో మొసలి సంచరిస్తున్నట్లు రహదారి గుండా వెళ్లే రహదారులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చెరువులో మొసలి ఉండడం వలన రైతులు తమ పశువులకు గొర్రెలకు నీళ్ల త్రాపడానికి చెరువు దగ్గరికి వెళ్లాలంటే భయమేస్తుందని గొర్రెల కాపరులు, రైతులు వాపోతున్నారు. చెరువు రహదారి పక్కనే ఉండడం వలన మొసలి ఒక్కోసారి రహదారిపైన కూడా ఉంటుందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. మొసలిని పట్టుకొని నదిలో, చెరువులో విడిచిపెట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో దేవాలయాలాభివృద్ధి

**వెల్దండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో దేవాలయాలాభివృద్ధి చేపడుతున్నామని ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని గానుగట్టుతాండ గ్రామ పంచాయతీ పరిధిలోని బద్రిగాని తాండలోని హనుమాన్ దేవాలయాభివృద్ధికి చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్ని విధాల సహకరిస్తారని ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం రూ.30వేలను రమేష్‌నాయక్‌దేవాలయకమిటీ నిర్వాహకులకుఅందించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వినూత్న నిరసన ప్రదర్శించిన వీఓఎలు



నిరసన తెలుపుతున్న వీఓఎలు

**వెల్దండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె 5వ రోజు కొనసాగింది. వీఓఎలు తమ డిమాండ్ల సాధనకై శుక్రవారం వినూత్నంగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఓఎల జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ వీఓఎల డిమాండ్లు చాలా న్యాయమైనవని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాక ముందు ఉద్యోగులు రాష్ట్రం కోసం అనాడు తెలంగాణ వస్తే తమ బాధలు తీరుతాయని రోడ్ల మీదకు వచ్చి కొట్లాడారని, ఇవాళ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా తమ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వీఓఎల హక్కులను సాధించే వరకు వారి తరుపున పోరాడుతామన్నారు. కార్యక్రమంలో వీఓఎలు జంగమ్మ, వనిత, శ్రీశైలం, సందీప్, జ్యోతి, అలివేలు తదితరులు ఉన్నారు.

## నియో అల్ఫా క్లబ్ ప్రారంభం



14 ఏళ్లలోపు విద్యార్థులను ఎంపిక చేసిన దృశ్యం

**మక్తల్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ ఆధ్వర్యంలో నూతనంగా నియో అల్ఫా క్లబ్‌ను ఘనంగా ప్రారంభించనున్నట్లు సుగురు జయపాల్‌రెడ్డి సెక్రెటరీ బిబిచారి తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రెటరీ ఆత్మరామ్ హెగ్డే హాజరయ్యారు. నూతన నియో క్లబ్ కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించడంతో పాటు బ్యాడ్జీలను అందజేశారు. నియో క్లబ్ అధ్యక్షుడిగా బండారి ఖుషి, సెక్రెటరీగా చంద్రహాస్,కోశాధికారిగా లక్ష్మి,ఉపాధ్యక్షుడిగా అర్జున్‌తో పాటు బోర్డు డైరెక్టర్లుగా ఊర్మిళ, వైష్ణవి, మధుప్రియ, చరణ్,శ్రీనాథ్‌లు ఎంపికయ్యారు. నియో క్లబ్‌లో భాగంగా 14 ఏళ్లలోపు విద్యార్థులను ఎంపిక చేసి వారికి సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే విధంగా తయారు చేస్తామని తెలిపారు. కార్యక్రమలో జోన్ ఛైర్‌పర్సన్ రమేష్‌రావు, పిఎంజెఎఫ్ అనుగొండ శ్రీనివాసులు, నరెందర్, కిరణ్‌రెడ్డి, మామిళ్ల పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వీపనగండ్ల,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సంగినేనిపల్లి, కల్వరాల, పుల్గర్‌చర్ల, రంగవరం, వీపనగండ్ల గ్రామాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. వీపనగండ్ల మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వీపనగండ్ల గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి,ఎంపీటీసీ బాస్కర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మండల రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, ఏపీఎం మహిళా సంఘం సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## అయ్యప్ప విగ్రహ నిర్మాణానికై విరాళాలు

**కొత్తకోట,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప విగ్రహ నిర్మాణానికై శుక్రవారం పలువురు విరాళాలు అందజేసినట్లు గోపాలకృష్ణ గురుస్వామి, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు దూపం నాగరాజు తెలిపారు. పట్టణానికి చెందిన పాపయ్య గారి మన్నెమ్మ గోపాల్‌రెడ్డి దంపతులకు రూ.1లక్ష116 విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే పట్టణానికి చెందిన బెచ్చన్న గారి సంధ్య భాస్కర్ రెడ్డిదంపతులు రూ.1లక్ష116 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లింగేశ్వర్, భీమా కిశోర్, నటరాజన్, శ్యామ్ సుందర్‌గౌడ్,గోపాల్,రాజశేఖర్,సత్యంసాగర్,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేస్తున్న సంధ్య భాస్కర్‌రెడ్డి

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

● వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** నేడు రంజాన్ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పోలీసు శాఖ తరుపున వనపర్తి జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరు, పోలీసు సిబ్బంది స్నేహ పూర్వకంగా, సోదర భావంతో మెలిగి, అందరు వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సమాజ శాంతి స్థాపనకు అందరు కృషి చేయాలని ఆమె తెలిపారు.

## మండల ఏర్పాటుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానం



సర్పంచ్‌రవి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

**ఇటిక్యాల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటయ్యే ఎర్రవల్లి గ్రామ పంచాయతీని కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎర్రవల్లిని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌ను ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, స్థానిక ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ రవితో కలిసి విన్నవించారు. అందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను శాంతినగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో పలువురు కలిసి ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, పరశు, అంజి, రవి, తిమ్మప్ప పాల్గొన్నారు.

## సంపులో పడి వ్యక్తి మృతి

**కొత్తకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని విలియంకొండ గ్రామం వద్ద ఆర్‌బీవీఆర్ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం గట్టన్న(55) అనే వ్యక్తి నీటి సంపులో పడి మృతి చెందినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సత్యహళ్లి గ్రామానికి చెందిన గట్టన్న ఆ పాఠశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం నీటి సంపులోకి దిగి ఊపిరి ఆడక మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య చిన్న బుచ్చమ్మ, నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ మృత్యువు ఒడిలోకి..



కారు ఢీకొని మృతి చెందిన బాలీశ్వరమ్మ

**కొత్తకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అమావాస్య కావడంతో కురుమూర్తి స్వామి దేవస్థానంలో నిద్ర చేసి తిరిగి వస్తూ స్వగ్రామానికి వెళ్తుండగా మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నాటవెల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం చిన్నచింతకుంట మండలం కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద అమావాస్య కావ దంతో నిద్రచేసి బాలీశ్వరమ్మ (53)తన కూతురుతో కలిసి తన స్వగ్రామం అప్పరాల గ్రామానికి వెళ్తుంది. శుక్రవారం ఉదయం నాటవెల్లి గ్రామ సమీ పంలో 44వ జాతీయ రహదారిపై రోడ్డు దాటే క్రమంలో బాలీశ్వరమ్మను కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు: డ్రైవర్‌కు గాయాలు



బోల్తాపడిన ట్రాక్టర్



ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన కారు



ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ వినయ్

**కొత్తకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కదుకుంట్ల స్టేజీ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం 44వ జాతీయ రహదారిపై ఇసుక ట్రాక్టర్‌ను కారు అతివేగంగా వచ్చి డీకొట్టింది. దీంతో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. కొత్తకోట నుండి పామాపురానికి వెళ్తున్న ట్రాక్టర్ హైదరాబాద్ నుండి కర్నూలు వైపు వెళ్తున్న కారు అతి వేగంగా ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ట్రాక్టర్ డ్రైవర్ వినయ్ కు గాయాలు కాగా వెంటనే 108అంబులెన్స్ ద్వారా వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## విఓఎలను ప్రభుత్వ సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న గొంగళ్ల రంజిత్‌కుమార్

**కెటిదొడ్డి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవన్ దగ్గర 5వ రోజు విఓఎల సమ్మెలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ విఓఎల డిమాండ్‌లు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, విఓల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలు నేరుగా విఓఎల వ్యక్తిగత అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఒక్క విఓఏ 30 మహిళా సంఘాలతో నిత్యం సమావేశం అవుతూ మహిళలకు రుణాలు మంజూరు చేయిస్తూ మహిళల అభివృద్ధికి బలోపేతానికి గ్రౌండ్ లెవల్లో రాష్ట్ర వ్యాప్తంగా 18000ల మంది పని చేస్తున్న విఓఎల సేవలు గుర్తించి వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వనర్ బుచ్చిబాబు, విఓఎలు కిరణ్, శ్రీనివాసులు, వివిధ గ్రామల విఓఎలు పాల్గొన్నారు.

## విఓఎలను ప్రభుత్వ ఎస్ఈఆర్‌పి ఉద్యోగులుగా గుర్తించాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్



**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** గట్టు మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవన్ దగ్గర విఓఎల సమ్మెలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ విఓఎలు డిమాండ్‌లు, ఎస్ఇఆర్‌పి ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్ఇఆర్‌పి నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, విఓల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలు నేరుగా విఓఎల వ్యక్తిగత అకౌంట్లలో వేయాలని డిమాండ్ చేశారు. 30 మహిళా సంఘాలతో నిత్యం సమావేశం అవుతూ మహిళలకు రుణాలు మంజూరు చేయిస్తూ మహిళల అబివృద్ధికి బలోపేతానికి గ్రౌండ్ లెవల్‌లో రాష్ట్రవ్యాప్తంగా 18 వేల మంది పని చేస్తున్నారని ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# బీఆర్ఎస్‌లో ఇమడలేకపోతున్న..?

● బీసీ కార్యకర్తలను అగ్రవర్ణాల పెద్దలు అణచివేస్తున్నారు..

● బావి తరాల బాగు కోసం మేఘారెడ్డితో కలిసి నడుస్తా..

● అమ్మపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలు



అమ్మపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలు

**పెద్దమందడి, ఏప్రిల్21 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీలో ఎవరిని పట్టించుకోవడం లేదు, బీసీ కులాలకు చెందిన కార్యకర్తలను అగ్రవర్ణాల పెద్దలు అణిచివేస్తున్నారని, అందుకే బీఆర్ఎస్ లో ఇమడలేక పోతున్నానని అమ్మపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమ్మపల్లి బాలు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్ అవుతుంది. పెద్దమందడి మండలంలోని బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే కొందరు నాయకుల మాటలను అధిష్టానం నమ్ముతూ బీసీ వర్గానికి చెందిన నాయకులను, కార్యకర్తలను అణిచివేస్తున్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి త్వరలోనే రాజీ నామా చేసి పేద ప్రజలు, భావి తరాల బాగుకోసం పెద్దమందడి ఎంపీపీమేఘారెడ్డి నాయకత్వంలో పని చేస్తానని బాలు పేర్కొన్నారు. బీఆర్ ఎస్‌లో ఉండి బాధపడడం కంటే పార్టీ నుండి బయటకు రావా లని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఆ పార్టీలో దళారీ కోటరీ మాత్రమే ఆర్థికంగా, రాజకీయంగా బాగుపడుతున్నారని, వారికే అవకాశాలు దక్కుతున్నాయని సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## ఎర్రవల్లి కొత్త మండల ఏర్పాటుకు సహకరించిన ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డికి ఘన సన్మానం





**ఇటిక్యాల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీని కొత్త మండలంగా ఏర్పాటు చేసుకునేందుకు గత ఏడాది జులై నెలలో 14 గ్రామాల ప్రజలు అచలపక్షంగా ఏర్పడి చౌరస్తా నుండి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 17 కి.మీ. పాదయాత్ర, 12 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. స్పంది ంచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎర్రవల్లి చౌరస్తాను కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. ఇందుకు సహక రించిన ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌లను శుక్రవారంహైదరాబాద్‌లోని వారి నివాసంలో కొత్త మండల సాధన కమిటి నాయకులు రాగన్న, పెద్ద లక్ష్మన్న, రామన్న, జమ్మన్న తదితరులు కలిపి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రంజాన్ పర్వదినాన్ని సోదరాభావంతో జరుపుకోవాలి

● మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ



ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నేతలు

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులంతా భక్తి శ్రద్ధలతో, సోదరా భావంతో జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బి. కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని పెద్ద మసీదులో అధికారికంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కులాలకు, మతాలకు అతీతంగా నిర్వహించబడే రంజాన్ పర్వదినాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి అల్లాను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భీంరెడ్డి, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆంజనేయులు, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజా, మండల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు నాజిమ్, ముస్లిం పెద్దలు, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

# 29న ఛలో లేబర్ కమిషనర్ ఆఫీసు ధర్నాను జయప్రదం చేయండి

● సీఐటీయు మండల కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు



కరపత్రాలు విడుదల చేస్తున్న హమాలీ నాయకులు

**ఉండవెల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** హమాలీలు అందరికి భవన నిర్మాణ కార్మికుల వలె వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేసి, 50కిలోలకు మించిన బరువులు నిషేదించాలి, పని గంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, పీఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ వంటి చట్టబద్ధమైన హక్కులు, ఐకెపి హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు, ప్రమాద భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు, ప్రభుత్వ గోదాముల్లో పని చేస్తున్న హమాలీలనఎ నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి. హమాలీలందరికి ఇల్లు, స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, తదితర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29న ఛలో హైదరాబాద్ లేబర్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా ను జయప్రదం చేయాలని, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ ధర్నాలో అన్ని రకాల హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా యజమానులకు కట్టు బానిసలుగా మార్చే చర్యలకు మోదీ ప్రభుత్వం పూనుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఛలో లేబర్ కమీషనర్ ఆఫీస్ ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు వెంకటరాముడు, జై వెంకటేష్, సుంకన్న, పాండు, శేఖర్, నరసింహ, అంజి, వెంకటేశ్వర్లు, ఈరన్న, నాగరాజు, అశోక్, మహేష్, వెంకటేష్, సుబ్బరాయుడు, జానీ, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల చివరాఖరులోపు ఆస్తిపన్ను చెల్లించి రాయితీ పొందండి : కమిషనర్



**అయిజ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అయిజ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలందరు ఈనెల చివర 30వ తేదీలోపు ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీలోపు ఆస్తిపన్ను చెల్లించే వారికి ఎర్లీ బర్డ్ స్కీం కింద 5 శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులను మీ దగ్గరకు వచ్చే మా బిల్ కలెక్టర్లకు వెంటనే చెల్లించి రాయితీ పొంది పట్టణాభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

## టిప్పర్ డ్రైవర్ అరెస్టు : రిమాండ్‌కు తరలింపు



డ్రైవర్‌ను రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

**అయిజ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్దీపూర్ సమీపంలో గత మంగళవారం రాత్రి అతివేగం, అజాగ్రత్తతో టిప్పర్ (ఎపి 21 టిఎ 5133)ను నడిపి ఆటో (ఎపి 39 టిహెచ్ 2006)ను ఢీకొట్టి ఇద్దరి మృతికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ముండ్లదిన్నె పరశురాముడును శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. టిప్పర్ ఢీకొట్టిన ప్రమాద సంఘటనలో హరికృష్ణ (30) మృతి చెందగా, మరొకరు రామారావు (35) ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యేను కలిసిన యువకులు

**గండీడ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలోని శివాజీ విగ్రహ నిమిత్తమై స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కూడా శివాజీ విగ్రహం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దీనికి సహకరించిన గ్రామ సర్పంచ్ లలిత చెన్నారెడ్డి, ఈశ్వరయ్యగౌడ్, కాశీనాథ్‌రెడ్డి, రాజిరెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 3569 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2157 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1400 ధర పలికింది. అలాగే 472 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1623 ధర పలికింది. అతి తక్కువగా రూ.1411 ధర పలికింది. అలాగే 17 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5559 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## వెంకటాయపల్లిలో రంజాన్ తోఫాల పంపిణీ

**దేవరకద్ర, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయ పల్లిలో శుక్రవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కు రంజా న్ తోఫాలను పం పిణీ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం సర్పంచ్ సక్కరి అంజనేయులు, యంపీటీసీ జంగం పార్వతమ్మల ఆధ్వర్యంలో ఈ తోఫాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపస ర్పంచ్ చంద్రమ్మ, వార్డుసభ్యులు కావలిరఘు, గోవర్దన్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలసాయన్న, రైతు సంఘం అధ్యక్షుడు అంజనేయులు, గ్రామపెద్దలు బండ్రపల్లిహనుమంతు, సక్కెరి పాంన్న, డ్రైవర్‌రంగన్నలతోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..

**అడ్డాకుల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం చిన్నమున గల్చేడు గ్రామంలో తొండా హనుమంతు భార్య అలివేలమ్మ అ నారో గ్యంతో మర ణించిన విషయం తెలుసుకున్న జడ్పీ టీసీ రాజశేఖర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటం శ్రీనివాస్ గౌడ్, పుట్టరాజు, రాము గౌడ్, తిరుపతయ్య, శ్రీశైలం, ఆనంద్, బుడ్డన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన జడ్పీటీసీ

**అడ్డాకుల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దమునగల్‌చేడు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కింద మోడల సత్తన్న కు రూ.1లక్ష చెక్కును జడ్పీటీసీ రాజశేఖర్ బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రయ్య సాగర్, శ్రీరాములు సాగర్, అజ్జు, చెన్నయ్య తదితరులు ఉన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ

**వనపర్తి ప్రతినిధి(మదనాపురం), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మదనాపురం మండలం కొత్తపల్లి, కర్నె గ్రామాల్లో ఐకెపీ ద్వారా జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రా రంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాష, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు యాదగిరి, జిల్లా రైతు బం ధు సభ్యులు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ వెంకట్ నారాయణ, దుప్పల్లి సర్పంచ్ శివశంకర్ నాయుడు, కొత్తపల్లి సర్పంచ్ అరుణ రమేష్, మండల సీనియర్ నాయ కులు జక్కుల నాగన్న యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపల్లి మనోజ్ కుమార్, దళిత బంధు అధ్యక్షుడు శ్రీనివాసులు, కర్నె, కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు రైతులు, పాల్గొన్నారు.

## ఐటీసీ సంస్థ వారిచే తడి, పొడి చెత్తలపై అవగాహన..

**కల్వకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** పట్టణంలో తడి, పొడి చెత్తలను వేరు చేయాలని, దాని వలన కలిగే ఉపయోగాల గురించి ఐటీసీ సం స్థ వారిచే మెప్మా ఆర్పీలకు, మహిళా సంఘా లకు, పారిశుధ్య జవాన్లకు, డ్రైవర్లకు, సిబ్బం దికి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అధ్య క్షతన అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఐటీసీ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు తడి, పొడి చెత్తలను వేరు చేయుట కు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలన్నారు. తడి చెత్తతో ఎరువు తయారు చేయడం, పొడి చెత్తతో రీ యూజ్ చేయుటకు, మరియు హానికరమైన చెత్తను ఒక ప్రత్యేకమైన ప్యాకింగ్ చేసి ఇవ్వా లన్నారు. కార్యక్రమంలో మేనేజర్, శానిటరి ఇన్‌స్పెక్టర్, ఎన్విర్వాన్మెంటల్ ఇంజనీయర్, జవాన్లు, డ్రైవర్లు, మహిళా సంఘాల వారు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని గద్వాల రూరల్ ఎస్సై ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఆయన పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల సందర్భంగా ప్రతి విద్యార్థిపై చదువులకు సంబంధించిన పుస్తకాలను తీసుకుని శ్రద్ధగా చదువుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వార్షిక పరీక్షలు ముగిసినందున పిల్లలు, విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రామ శివారులో ఉన్న చెరువులు, కుంటలు, బావులకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈతకోసం వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. యువకులు ఈతకోసం చెరువుల వద్దకు వెళ్లవద్దని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి తప్పకుండా ఈత నేర్చుకోవాలని అయితే ఈత నేర్చుకునేందుకు పట్టణ కేంద్రంలో స్విమ్మింగ్ ఫైల్ అందుబాటులో ఉంటాయని శిక్షకులైన వారి సమక్షంలో ఈత నేర్చుకోవాలని సూచించారు. క్రీడల్లో మంచి శిక్షణ తీసుకుని జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటే క్రీడా కోటాకింద ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందని ఎస్సై తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా వేసవి సెలవులు ఉన్నాయనే నిర్లక్ష్యంతో వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాని ఎస్సై ఆనంద్ సూచించారు.

## అపద్బాంధవుడు డీఎన్ఆర్...

**ఊర్కొండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల ప్ర జలకు అపద్బాంధవుడిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నా యకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిలరెడ్డి నిలుస్తున్నారని ఊర్కొండపేట గ్రామ కాంగ్రె స్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఊర్కొండపేట గ్రామానికి చెందిన మారుపాకుల జంగమ్మ అనా రోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ధ్యాప నికిల్‌రెడ్డి మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని డీఎన్ఆర్ సేవా సమితి ద్వారా సమకూర్చారు. శుక్రవారం మృతురాలి కు టుంబాన్ని డీఎన్ఆర్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న వెంటనే నేనున్నానంటూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్నారనిఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షైబాజ్, మనోహర్‌రెడ్డి, వెంకటమ్మ శ్రీనివాసులు, రవి, చంద్రయ్య, డీఎన్ఆర్ సభ్యులు అమీర్, ఆమెర్, మధు, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఎంపిపి

**మల్దకల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం రంజాన్ తోఫాలను ఎంపిపి వై. రాజారెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కులమతలకతీతంగా తేడాలు లేకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. తెలంగాణలో జరిగే ప్రతి పండగకు దుస్తులు పంపిణీ చేస్తున్నదని అన్నారు. ముస్లింల మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. రాష్ట్రం కెసిఆర్ మైనార్టీ సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ మైనార్టీల అభివృద్ధి కొరకు వారి పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రత్యేకంగా మైనార్టీ గురుకుల పాఠశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రంజాన్ పండగను సోదరభావంతో భక్తి శ్రద్ధలతో కుటుంబ సమేతంగా జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జహీర్, గౌస్, నబి, రజాక్, గాజులకథల సాబ్ హుస్సేన్, చాంద్‌పాషా, సుభాన్, అనీఫ్, చికెన్ రఫీ పాల్గొన్నారు.

## ఐకెపీ వీఓఏల 5వ రోజు ధర్నా

**వీపనగండ్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ఐకెపీ వీఓఏ ఉద్యోగుల సంఘం సీఐటీయు అనుబంధం ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె ప్రారంభమైంది. అందులో భాగంగా వీపనగండ్ల మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర మండల ఐకెపీ వీఓఏ ఉద్యోగుల సమ్మె మండల అధ్యక్షుడు బాలీశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఐకెపీ వీఓఏ ల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరవధిక సమ్మె శిబిరానికి వనపర్తి జిల్లా సీఐటీయు సహాయ కార్యదర్శి సూర్య వంశం రాము ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐకెపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రూ.10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని, సెర్ప్ నుండి ఐడీ కార్డులు ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీఓఏ ఖాతాల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లోన్న 7నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మె విజయవంతానికి వీఓఏ లు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లానాయకులు రామన్‌గౌడ్, కొమ్ముర‌వి, సత్యం, నాగయ్య, ప్రసాద్, నాగలక్ష్మి, పుష్పవతి, యశోదమ్మ, నాగమణి, శ్రీను పాల్గొన్నారు.

## వినూత్న నిరసన తెలిపిన ఐకెపీ వీఓఏలు

**పెద్దమందడి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** 5వ రోజు ఐకెపీ వీఓఏ ల నిరవధిక సమ్మె పెద్దమందడి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఐకెపీ వీఓఏ లు చెవిలో పూలు పెట్టుకొని వారు నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, కోశాధికారి మోతిబాయ్, అన్ని గ్రామాల వీఓఏలు పాల్గొనడం జరిగింది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వీపనగండ్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సంగినేనిపల్లి, కల్వరాల, పుల్గర్‌చర్ల, రంగవరం, వీపనగండ్ల గ్రామాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. వీపనగండ్ల మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వీపనగండ్ల గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఎంపీటీసీ బాస్కర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మండల రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, ఏపీఎం మహిళా సంఘం సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.